క్లుప్తంగా

133 మందికి ఉచిత వైద్య సేవలు



పాతవలసలో వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న సిబ్బంది

కె.కోటపాడు : ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలతో ప్రజల చెంతకే మెరుగైన వైద్యం అందనున్నట్టు లంకవానిపాలెం పీహెచ్‌సీ ఎంఎల్‌హెచ్‌పీ విజయలక్ష్మి అన్నారు. పాతవలస గ్రామంలో శనివారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య పరీక్షలు జరిపారు. 133 మందికి సాధారణ వైద్యంతో పాటు ఉచితంగా మందులు ఇచ్చారు. 13 మంది గర్భిణులకు ఆరోగ్య తనిఖీలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌వీ భాగ్యలక్ష్మి, ఏఎన్‌ఎం అనురాధ, హెల్త్ అసిస్టెంట్ నర్సింహమూర్తి పాల్గొన్నారు.

నేడు చెర్లోపాలెంలో స్పీకరు అయ్యన్న పర్యటన

నాతవరం : మండలంలో చెర్లోపాలెం గ్రామంలో అసెంబ్లీ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం పర్యటిస్తారని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ తెలిపారు. మండలానికి మొట్ట మొదటిసారి స్పీకరు హోదాలో పర్యటించడంతో మండల స్థాయిలో నాయకులంతా విధిగా రావాలన్నారు. అలాగే అక్కడే నిర్వహించే మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

అవగాహనతో హెచ్‌ఐవీ నివారణ



హెచ్‌ఐవీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలు పదర్శన, ర్యాలీ

రోలుగుంట : బుచ్చింపేట గ్రామంలో ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో శనివారం హెచ్‌ఐవీపై 'మీకు తెలుసా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు మలసాల గణేష్ వైద్య, సచివాలయ సిబ్బందితో కలసి ర్యాలీ చేశారు. హెచ్‌ఐవీ లక్షణాలు, పాటించాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ వ్యాధుల నియంత్రణకు జాగ్రత్తలు పాటించాలన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు ఆనంద్‌కు సత్కారం



వీరనారాయణంలో ఆనంద్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

మాడుగుల రూరల్ : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, వీరనారాయణం ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం పి.వి.ఆనంద్‌ను శనివారం వీరనారాయణం పాఠశాలల్లో ఘనంగా సన్మానించారు. ఈ నెల 5న అనకాపల్లిలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. హైస్కూలు హెచ్‌ఎం బి.వి. జగన్నాథరావు ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయులు ఆనంద్ మాస్టారు సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. శాలువతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక లక్ష్మీగణపతి హోమం



స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో హోమం చేస్తున్న వేద పండితులు

చోడవరం : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అనంతరం వచ్చిన సంకట హర చతుర్ధి ని పురస్కరించుకొని చోడవరం శ్రీస్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో సామూహిక లక్ష్మీ గణపతి హోమం శనివారం నిర్వహించారు. ఆలయంలోని హోమశాలలో లక్ష్మీగణపతి హోమం, పంచామృతాభిషేకం నిర్వహించారు. వేద పండితులు కొడమంచిలి వెంకట్రావు, చలపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో గ్రంథాలయ భవనం

- వర్షం పడితే గదులన్నీ నీటిమయం
- తడిచిపోతున్న పుస్తకాలు, సామగ్రి
- ఇబ్బంది పడుతున్న సిబ్బంది



గ్రంథాలయం లోపల శ్లాబు పెచ్చులూడిపోవడంతో బయటకు కన్పిస్తున్న ఐరన్ ఊచలు



మండల కేంద్రంలో గ్రంథాలయం

నాతవరం : మండల కేంద్రంలో గల గ్రంథాలయం శిథిలమై ఏ సమయంలో కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉంది. మండల కేంద్రంలో 1987లో గ్రంథాలయ భవనం నిర్మించారు. మండల వ్యాప్తంగా ఎక్కడా గ్రంథాలయం లేకపోవడంతో మండల వాసులంతా ఇక్కడికే వస్తుంటారు. ఎంతో మందికి ఉద్యోగాలు సాధించేందుకు ఉపయోగపడిన గ్రంథాలయం ప్రస్తుతం శిథిలం కావడంతో సిబ్బంది ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనం శ్లాబు పెచ్చులూడిపోయి పడడంతో శ్లాబు లోపల ఉన్న ఐరన్ ఊసలు బయటకు కన్పిస్తున్నాయి. ఏమాత్రం వర్షం పడినా నీరంతా గదులోనే ఉంటుంది. వర్షం పడినప్పుడల్లా సిబ్బంది పుస్తకాలు తడిసిపోకుండా భద్రపరుచుకునేందుకు అనేక బాధలు పడుతున్నారు. రాత్రి సమయంలో భారీ వర్షం పడినప్పుడల్లా గ్రంథాలయం లోపల సామాగ్రి అంతా తడిసిపోవడంతో ఆ రోజు పేపర్లు , ఇతర పుస్తకాలు చదుకోవడం ఉండదు. గదులతో పాటు చుట్టు వరండాల్లో కూడా శ్లాబు పెచ్చులూడి పోవడంతో క్షణం క్షణం భయంగా ఉంటుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనం నిర్మాణం చేసిన దగ్గర్నుంచి ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. గతంలో వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రంథాలయానికి విద్యుత్ సదుపాయం కల్పించారు. అప్పట్లో శిథిలమైన వరండాలు ప్రహరీ గోడ నిర్మాణం వంటి పనులు చేపట్టారు. అప్పట్లోనే శ్లాబుతో పాటు భవనం మరమ్మతులు కోసం ప్రతిపాదనలు చేశారు. అప్పట్లో చేసిన ప్రతిపాదనలు నేటికి ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. కూటమి నేతలు ఉన్నతాధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయానికి మరమ్మతులు చేయించి పూర్వ వైభవం తీసుకురావాలని పాఠకులు, గ్రామస్తులు కోరుతున్నారు.



వరండాలో శ్లాబు శిథిలం

పూర్వ వైభవం తీసుకురావాలి



గతంలో నాతవరం గ్రంథాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉండేది. ఈ గ్రంథాలయంలో చదువుకున్న అనేక మంది ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థిర పడ్డారు. ఇటీవల నిర్లక్ష్యం చేయడంతో నిరుద్యోగ యువకులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రంథాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని ఆశిస్తున్నాం.

– వై.సందీప్, నిరుద్యోగి, చమ్మచింత

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు



బోయిలకింతాడలో వివిధ వేషధారణల్లో యువత, చిత్రంలో బూరె బాబూరావు

దేవరాపల్లి : స్థానిక సంతతోట, కొరుపోలు వారి కల్లాలులో వినాయక నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. కొరుపోలు వారి కల్లాల్లో వినాయకుడి వద్ద నేచరల్ యూత్ ఆధ్వర్యంలో అన్న సమారాధనకు హాజరైన భక్తులందరికీ మొక్కలు అందజేశారు. ఎస్ఐ టి.మల్లేశ్వరరావు చేతుల మీదుగా మొక్కలను నాటించారు. బోయిలకింతాడలో పవర్ ఆఫ్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు వినాయకుడిని దర్శించుకొన్నారు.

మాడుగుల: మండలంలో సత్యవరంలో గ్రామంలో శనివారం సాయంకాలం గ్రామస్తుల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ఎ. కొత్తపల్లిలో వినాయకుడిని దర్శించుకుంటున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



మొక్కలు నాటుతున్న ఎస్ఐ మల్లేశ్వరరావు

ఎ.కొత్తపల్లిలో మాజీ డిప్యూటీ సీఎం పూజలు

దేవరాపల్లి : ఎ.కొత్తపల్లి రామాలయం వద్ద ఎస్.వి.ఎస్ యూత్, కొప్పాక ఇస్తువ ఆధ్వర్యంలో శనివారం వినాయక పూజలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని అన్న సమారాధనను ప్రారంభించారు. ఎంపీపీ బుల్లిలక్ష్మి, సర్పంచ్ సత్య వెంకటరమణ, ఉప సర్పంచ్ సరువునాయుడు వేడుకల్లో పాల్గొన్నారు.

సెజ్ ఏర్పాటుకు సంతకాల సేకరణ

మాడుగుల : మాడుగుల మండలంలో సెజ్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, మండల సతీష్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ శనివారం మాడుగులలో ప్రారంభించారు. ఇక్కడ యువతకు ఉపాధి దొరక్క అభివృద్ధికి ఆమడ దూరంలో మాడుగుల ఉందని, పారిశ్రామికంగా అభివృద్ధి జరగాలంటే సెజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంతకాల సేకరణకు మంచి స్పందన వచ్చింది. కార్యక్రమంలో దేవరాపల్లి శ్రీనివాసరావు, ఎల్ఐసీ సురేష్, సమ్మంగి జగన్, నూతిగట్టు నాగశంకర్ పాల్గొన్నారు.

ఖోఖోలో సత్తాచాటిన గవరవరం బాలికలు



నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

చోడవరం రూరల్ : మండలంలోని గవరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో జరిగిన ఆటల పోటీలో తమ సత్తా చాటారు. లక్ష్మీపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో అండర్ 14 బాలికల ఖో–ఖో పోటీలలో గవరవరం పాఠశాల విద్యార్థినుల బృందం ప్రథమ స్థానంలో నిలిచింది. వీరు నియోజకవర్గ స్థాయి పోటీలో పాల్గొననుండగా యోగా పోటీల్లో ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. చప్పగడ్డి లలిత, మనోజ్ఞ ప్రియ నియోజకవర్గ యోగా పోటీలకు అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయుడు జి.జె. సుందర్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను, వ్యాయామ ఉపాధ్యాయుడిని హెచ్‌ఎంతో పాటు సహ ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

వంద రోజుల్లో హామీలు నెరవేర్చాం : ఎమ్మెల్యే బండారు

మాడుగుల రూరల్ : వంద రోజుల వ్యవధిలో తాము ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఇది కదా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా, శనివారం పోతనపూడి అగ్రహారం, ముకుందపురం, వంటర్లపాలెం, మాడుగుల గ్రామాల్లో జరిగిన సమావేశాలలో ఆయన మాట్లాడారు. ముకుందపురంలో మురుగుకాలువలను, శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామానాయుడు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు తాతయ్యబాబు, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగ్గారావు, దేముడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో గోపాలరావు పాల్గొన్నారు.



ముకుందపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

ఉత్సాహంగా ఎస్‌జీఎఫ్ పోటీలు



రోలుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో కబడ్డీలో ఢీ అంటున్న బాలికలు



దేవరాపల్లి : రన్నింగ్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి



మాడుగుల రూరల్ : కింతలి హైస్కూల్లో ఉత్సాహంగా ఖోఖో ఆడుతున్న బాలికలు

రోలుగుంట : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఎస్.జి.ఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన గ్రిక్ మీట్ పోటీలు శనివారంతో ముగిశాయి. మండలంలో ఎనిమిది జెడ్పీ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీతో కలిపి తొమ్మిది పాఠశాలల నుంచి సుమారుగా 300 మంది విద్యార్థులు ఆసక్తిగా పోటీల్లో పాల్గొన్నారు. ఇక్కడ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, బ్యాడ్మింటన్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపించారు. ఆయా పాఠశాలల పీఈటీలు, పీడీలు అంపైర్లుగా వ్యవహరించారు. ఆటల్లో పాల్గొన్న విద్యార్థులకు హెచ్‌ఎం డి.ఎస్.ఎస్.వి.ప్రసాద్ భోజనంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేసి, జిల్లా స్థాయి గ్రేట్ మీట్‌కు ఎంపిక చేయడం జరుగుతుందని హెచ్‌ఎం తెలిపారు.

దేవరాపల్లి : దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు రెండోరోజు శనివారం హోరా హోరీగా సాగాయి. స్థానిక మండల విద్యాశాఖ అధికారులు బి.పడాల్ దాస్, వి.ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, వైస్ ఎంపీపీ గంగాభవానీ, సర్పంచ్ సబ్బరపు పెంటమ్మ, ఎంపీటీసీ కృష్ణమూర్తి శుక్రవారం ప్రారంభించారు. ఆఖరి రోజు అండర్–14, అండర్–17 విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగా, రన్నింగ్ తదితర పోటీలను నిర్వహించారు. రసవత్తరంగా జరిగిన పోటీలను స్థానిక ప్రజలు, విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ వారాది దేముళ్లు, పీడీలు తరుణ్, బాబురావు, తమ్మునాయుడు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్ : మండల స్థాయి క్రీడా పోటీలు కింతలి జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో ఉత్సాహంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైస్కూల్ స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికలు పోటీలు నిర్వహిస్తున్నారు. శనివారం అండర్ 14, 17 ఖోఖో పోటీలను నిర్వహించారు. స్థానిక పాఠశాల హెచ్‌ఎం ఎస్.నర్సింగరావు, మండల స్పోర్ట్స్ సమన్వయకర్త నర్సింహమూర్తి పర్యవేక్షణలో ఫిజికల్ డైరెక్టర్లు కె. ప్రసాద్, దొర, సింహాద్రి, వెంకట్రావు తదితరులు పోటీలు పర్యవేక్షించారు. ఈ పోటీల్లో విజేతలు కె. కోటపాడు మండలంలో చౌడువాడ హైస్కూల్లో ఈ నెల 27, 28, తేదీల్లో నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని సమన్వయకర్త నర్సింహమూర్తి తెలిపారు.

ఎస్‌జీఎఫ్ పోటీల్లో ఎ.కోడూరు విద్యార్థుల ప్రతిభ



ఎంపికైన విద్యార్థినులతో వలంటీర్ పీడీ రమేష్

కె.కోటపాడు : కె.కోటపాడు హైస్కూల్లో శనివారం నిర్వహించిన మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ బాలికల క్రీడాపోటీల్లో ఎ.కోడూరు హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు మంచి ప్రతిభను చూపారు. అండర్ 14, 17 క్రీడా విభాగాల్లో ఈ నెల 26, 27న చౌడువాడలో జరిగే నియోజకవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. అండర్–14 విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెం, హైజంప్‌లో కె.ప్రమోదిని, 800 మీటర్లలో టి.హైష్ణవి, కబడ్డీలో లావణ్య, 200 మీటర్ల పరుగు పందెంలో ఎల్.శ్రీదేవి తదితరులు ఎంపికైనట్టు వలంటీర్ పీడీ రమేష్ తెలిపారు. నియోజకర్గ పోటీలకు ఎంపికైన విద్యార్థినులను హెచ్‌ఎం కామేశ్వరరావు అభినందించారు.

కొత్త ఎల్లవరంలో బ్రహ్మాస్త్రం కషాయం తయారీ



కషాయం తయారు చేస్తున్న దృశ్యం

గొలుగొండ : కొత్త ఎల్లవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం సాగు విధానంలో భాగంగా వరిసాగు తయారి చేసే రైతులకు బ్రహ్మాస్త్రం కషాయం తయారు చేయడం జరిగింది. కషాయం తయారు చేసే సిబ్బంది శివకుమార్, వరలక్ష్మి, పార్వతి, ఎర్రయ్యమ్మ, శాంతికుమారి ఆధ్వర్యంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేప, కానుగ, జామ, బొప్పాయి, సీతాఫలం ఆకుల నుంచి కషాయం తయారు చేసి ఈ కషాయం వరి పంటపై ఎలా పిచికారి చేయాలో వివరించారు. ఈ సందర్భంగా ట్రైనర్ శివకుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఇటువంటి కషాయం తయారు చేసి రసం పీల్చే పురుగులపై పిచికారి చేయడం వల్ల పంటకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా వైస్ చైర్మన్‌గా సాయి సుందరరావు

దేవరాపల్లి: మండలంలోని వ్రద్రపాలెం గ్రామానికి చెందిన కార్లి సాయి సుందరరావు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) అనకాపల్లి జిల్లా వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. అనకాపల్లి జిల్లా దళిత బడుగు, బలహీన వర్గాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు, దేవరాపల్లి మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ముఖ్య సలహారుగా పనిచేస్తున్న సాయి సుందరరావు దళిత బహుజనులకు అనేక సేవలందించారు.

స్వచ్ఛతా కార్యక్రమాల్లో అధికారులు



పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్యం మెరుగు పరుస్తున్న దృశ్యం



కె.కోటపాడు వెలుగు కార్యాలయంలో పరిశుభ్రతా కార్యక్రమంలో ఏపీఎం వెంకటలక్ష్మి

గొలుగొండ : ఏఎల్‌పురం పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ లోచల సుజాత, కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం సిబ్బంది, ఆశ, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగునకు చర్యలు చేపట్టారు.

కె.కోటపాడు : పరిశుభ్రతతో ప్రజలందరికీ మంచి ఆరోగ్యం కలగనున్నట్టు వెలుగు ఏపీఎం పి.వెంకటలక్ష్మి అన్నారు. కె.కోటపాడు వెలుగు కార్యాలయం పరిసరాలతో పాటు భవనంలోపల పరిశుభ్రతా పనులను శనివారం నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతను చేపట్టినట్టు ఆమె తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణాల్లో అధికారులు, సిబ్బంది పరిశుభ్రతా పనుల్లో పాల్గొన్నారు.

పరిశుభ్రతతో రోగాల నివారణ



ఎంఈవో కార్యాలయం వద్ద చెత్తను తొలగిస్తున్న ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు



ప్రభుత్వ కార్యాలయాల వద్ద తుప్పలు తొలగించిన ఎంపీడీవో హనుమంతరావు సిబ్బంది



కుసుర్లపూడిలో చీపుర్లు పట్టి శుభ్రం చేస్తున్న అధికారులు, సిబ్బంది

నాతవరం : రోగాలు నివారించేందుకు ఇళ్లతో పాటు వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో హనుమంతరావు, ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు అన్నారు. మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో, ఎంఈవో తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు చెత్తను తొలగించారు. మండల స్థాయి అధికారులే స్వయంగా చెత్తతో పాటు పిచ్చి మొక్కలను తీసేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు నాగేశ్వరరావు, గోవింద, వెంకటలక్ష్మి, సత్యవేణి శ్రీనివాస్ నాయుడు, సాంబ పాల్గొన్నారు.

రోలుగుంట : మండలంలో గల పాఠశాలలు, సచివాలయాలు, రహదారుల్లోను అధికారులు, గ్రామ ప్రజలు శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను నిర్వహించారు. కుసుర్లపూడి సచివాలయం, వీధుల్లో రహదారులను వీఆర్వో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సంతోష్, సిబ్బందితో కలసి కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి చీపుర్లతో కార్యాలయంలో చెత్త ఊడ్చి శుభ్రం చేశారు. మండల రిసోర్సు వనరుల కేంద్రం వద్ద ఎంఈవోఎ-1 , జానుప్రసాద్, జగ్గారావు గదుల్లో గల అనవసర వస్తువులను కార్యాలయం బయటకు తీసుకొచ్చి మంటపెట్టి కాల్చేశారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్‌ఎం ప్రసాదరావు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ సతీష్, చిరంజీవి, సిబ్బంది సత్తిబాబు, వేణుతో కలసి బూజులు దులిపి, గదులు శుభ్రం చేశారు.

చోడవరం రూరల్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం మూడు యూనిట్లు స్వభావ స్వచ్ఛత–సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమానికి ఎంపిక అయినట్టు కళాశాల ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్లతో వచ్చేనెల ఒకటో తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా కార్యక్రమాలను వెల్లడించారు. విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమాలతో పాటు దత్తత తీసుకున్న గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అక్టోబర్ 2న విశాఖ పట్నంలోని బీచ్‌లో పరిశుభ్రతా కార్యక్రమాలు చేయాలన్నారు. తెలుగు విభాగం నేతృత్వంలో మహాకవి గురజాడ అప్పారావు జయంతిని నిర్వహించారు. తెలుగు భాష అభివృద్ధికి, తెలుగు జాతి ఉన్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

వృద్ధుల సంక్షేమ సంఘం ఏర్పాటు



నర్సయ్యపేటలో వృద్ధుల సంక్షేమ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఆర్క్ ప్రసాద్

చోడవరం : మండలంలోని నర్సయ్యపేట గ్రామంలో సుమారు 100 మందికి పైగా వృద్ధులు కలిసి వృద్ధుల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సర్పంచ్ నాగబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆర్క్ స్వచ్ఛంద సంస్థ ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వయోవృద్ధులకు రక్షణ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెలా 5వ తేదీన కంటి పరీక్షలు, గుండె జబ్బులు, ఫిజియోథెరపీ ఇతర వైద్య శిబిరాలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడిన వృద్ధుల సంఘం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ శిరుచోళ్ల గణపతినాయుడు, ఐ డ్రీమ్ కో ఆర్డినేటర్ ఎం.రమేష్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం



ఖైదీల ఆహార పదార్థాల ముడిసరుకులు పరిశీలిస్తున్న న్యాయమూర్తి

చోడవరం రూరల్ : లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని చోడవరం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి.స్వర్ణ తెలిపారు. శనివారం స్థానిక సబ్ జైలును ఆమె సందర్శించారు. ఖైదీలకు ఆహార పదార్థాలను తయారు చేసే ముడి సరుకుల ను ఆమె పరిశీలించారు. సబ్ జైలు సిబ్బంది ఖైదీల పట్ల మంచిగా మసలుకోవాలని సూచించారు. ఖైదీలు శాంతియుత జీవనానికి అలవాటు పడాలన్నారు. వారికి న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. రిమాండ్ ఖైదీలకు న్యాయవాదులు లేకున్నట్టయితే లోక్‌అదాలత్‌ను సంప్రదిస్తే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగితే సమాజంలో వారికి గుర్తింపు ఉంటుందన్నారు.